**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04.07.2018.**

**ఎలక్ట్రికల్ షాపులో దొంగతనం కేసులో నిందితుడికి మూడు నెలలు జైలు శిక్ష**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్ 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.93/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన తమ్మిశెట్టి బాల ఏసు(26)కు ఈ రోజు అనగా ది.04.07.2018న 4వ అడిషినల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ప్రసాదం పాడునందు ఫోర్డు షోరూమ్ ఎదురుగా నండూరి వీరబాబు అనుఅతను ఫ్యాన్‌లు మరియు ఎలక్ట్రికల్ షాపును నడుపుచుండగా ది.16.02.2018వ తేది రాత్రి సమయంలో షాపుకు తాళాలు వేసి వెళ్ళగా తిరిగి ది.17.02.2018వ తేది ఉదయం షాపు తీయుటకు వచ్చి చూడగా షాపుపైన ఉన్నటువంటి రేకులను పై నిందితుడు మరియు మరో ముగ్గురి సహాయంతో రేకులు పగలకొట్టి లోనికి ప్రవేసించి షాపులో ఉన్నటువంటి విలువైన ఫ్యాన్‌లు మరియు ఇతర ఎలక్ట్రికల్ సామాగ్రిని మరియు క్యాష్ కౌంటర్‌లో ఉన్నటువంటి రూ.60 వేలు నగదును దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ హెచ్.సి శ్రీ పి.సత్యన్నారాయణగారు కేసు నమోదు చేయగా, సిసిఎస్ ఎస్.ఐ శ్రీ ఎ.డి.ఎల్.జనార్ధన్ గారు దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులలో నాలుగవ ముద్దాయి అయిన విజయవాడ, ఆటోనగర్‌కు చెందిన తమ్మిసెట్టి బాల ఏసు(26), ఈ రోజు అనగా ది.04.07.2018న 4వ అడిషినల్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మేజిస్ట్రేట్ శ్రీమతి యు.ఇందిరా ప్రియదర్శిని గారు మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.

---xx---